నమ్మలేని నిజాలు

విద్యుత్ తీగలు
మృత్యు యమపాశాలు
గాలి లీలలు
వగ్గాణి బజ్జీ
కారం మరమరాలు
పేదల టిఫిన్
వన రాముడు
హరిత ప్రేమికుడు
చేరె నందనం
పసిడి వేగం
అందుకోదు ఏ లోహం
తగ్గని మోహం
వారిధి హింస
సాగదు ఎల్లకాలం
శమి దర్శనం



- రేడియమ్
సెల్: 9291527757

# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com

శ్రీనిజాలు

గల్లి నుండి ఢిల్లి వరకు
తెలుగు ప్రథమ భాష మన హక్కు!
నినాదం వినరండోయ్
తెలుగువారి మన దీక్ష ఉక్కు !
దేవనాగరిలిపి లోనే
సంస్కృత పరీక్షలు రాయాలి !
మాతృభాష తెలుగు మనది
సంస్కృతి రక్షించుకోవాలి !



- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

హైదరాబాద్ గురువారం 1-5-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:214 పేజీలు:6 వెల: రూ.1/-


## తెలంగాణ టెన్త్ ఫలితాలు రిలీజ్.. బాలికలదే పైచేయి



హైదరాబాద్, ఏప్రిల్ 30: తెలంగాణ పదో తరగతి పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. మధ్యాహ్నం 2.15 గంటలకు రవీంద్రభారతిలో సీఎం రేవంత్‌రెడ్డి ఫలితాలను విడుదల చేశారు.

పది ఫలితాల్లో 92.78 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

బాలురు 91.32 శాతం, బాలికలు 94.26 శాతం ఉత్తీర్ణత సాధించారు. బాలికలు బాలుర కంటే 2.94 శాతం అధికంగా ఉత్తీర్ణత సాధించారు.

ఇక ఈ ఏడాది 4,629 స్కూల్స్ 100 శాతం ఉత్తీర్ణత సాధించాయి. రెండు పాఠశాలలు మాత్రం సున్నా శాతం ఫలితాలు పొందాయి. మహబూబాబాద్ జిల్లా 99.29 శాతంతో అగ్రస్థానంలో నిలవగా, వికారాబాద్ జిల్లా 73.97 శాతంతో చివరి స్థానంతో సరిపెట్టుకుంది. తెలంగాణ గురుకుల పాఠశాలలు 98.79 శాతం ఉత్తీర్ణత సాధించాయి.

ఎయిడెడ్, జడ్పీ, గవర్నమెంట్ స్కూల్స్ రాష్ట్ర సరాసరి ఉత్తీర్ణతా శాతం 92.78 కంటే తక్కువ ఉత్తీర్ణత సాధించాయి.

సీజీపీఏ విధానాన్ని తొలగించిన నేపథ్యంలో సబ్జెక్టుల వారీగా మార్కులు, గ్రేడింగ్స్ ఇచ్చారు. రాష్ట్రంలో మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు పదో తరగతి వార్షిక పరీక్షలను జరిగిన విషయం తెలిసిందే.

దాదాపు 5లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. పది ఫలితాల కోసం వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు.

## పదేళ్లు అధికారంలో ఉండేది మేమే :సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 30: పదేళ్లు అధికారంలో ఉండేది తామేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన బసవేశ్వర 892వ జయంతి వేడుకల్లో పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ సభకు సంపూర్ణంగా తాము సహకరించినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన విమర్శలపై స్పందించారు. ప్రతిపక్ష హోదా ఇచ్చిన ప్రజల వద్దకు ఎందుకు వెళ్లట్లేదని ప్రశ్నించారు. "గత ప్రభుత్వ పథకాలు నిలిపివేసినట్లు చెబుతు న్నారు. రైతు బంధు, రైతు రుణమాఫీ, ప్రజాపాలన ఆగిందా'' అని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చినందుకు కాంగ్రెస్ విలన్ అయిందా అని మండిపడ్డారు.

## అప్పన్న సన్నిధిలో అపశృతి... గోడ కూలి తొమ్మిది మంది మృతి

సింహాచలం, ఏప్రిల్ 23:విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్న స్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్వామివారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడ కూలడంతో తొమ్మిది మంది మృతి చెందారు. పలువురు గాయపడ్డారు. తెల్లవారు జామున సింహాచలంలో భారీ వర్షం కురిసింది. దీంతో సింహగిరి బస్టాండ్ నుంచి ఎగువకు వెళ్లే మార్గంలో షాపింగ్ కాంప్లెక్స్ వద్ద రూ.300 టికెట్ క్యూలైన్‌పై సిమెంట్ గోడ కూలింది. దీంతో శిథిలాల కింద పలువురు చిక్కుకున్నారు. వెంటనే ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది, అధికారులు సహాయక చర్యలు చేపట్టారు.



హోంమంత్రి వంగలపూడి అనిత, విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధ్ర ప్రసాద్, సీపీ శంఖబ్రత బాగ్చీ ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ఆరు మృతదేహాలను విశాఖ కేజీహెచ్ ఆసుపత్రికి తరలించారు. మరో మూడు మృతదేహాలను శిథిలాల కింద గుర్తించారు.

**నిజరూపంలో దర్శనమిస్తున్న అప్పన్న**

వరహా లక్ష్మీ నరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనమిస్తున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు ఇప్పటికే భారీ ఎత్తున సింహగిరికి పోటెత్తారు.

వేకువజామున ఒంటిగంటకు స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపారు. అనంతరం స్వామివారి దేహంపై ఉన్న చందనాన్ని వెండి బొరిగెలతో అత్యంత సున్నితంగా వేరుచేశారు. నిజరూపంలోకి వచ్చిన స్వామికి విశేష అభిషేకాలు నిర్వహించారు. వైదిక కార్యక్రమాల అనంతరం ఆలయ అనువంశిక ధర్మకర్త పూసపాటి అశోక్ గజపతిరాజు, ఆయన కుటుంబ సభ్యులకు నిజరూప దర్శనం కల్పించారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి తొలి చందనాన్ని సమర్పించారు.

అనంతరం రాష్ట్ర ప్రభుత్వం తరఫున రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, తితిదే పట్టు వస్త్రాలు సమర్పించారు. ఉదయం 3 గంటల నుంచి 6 గంటల వరకు ప్రొటోకాల్, అంతరాలయ దర్శనాలను ఏర్పాటు చేశారు.

## సింహాచలం ఘటనపై ప్రధాని దిగ్భ్రాంతి..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: ఏపీ విశాఖ జిల్లా సింహాద్రి అప్పన్నస్వామి చందనోత్సవంలో అపశ్రుతి చోటుచేసుకున్న విషయం తెలిసిందే. స్వామి వారి నిజరూపాన్ని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులపై గోడకూలడంతో ఎనిమిది మంది మృతి చెందారు. మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి నుంచి ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున, గాయపడిన వారికి రూ.50 వేలు చొప్పున అందజేయనున్నట్లు వెల్లడించారు. అక్షయ తృతీయ సందర్భంగా సింహాచలం వరాహ లక్ష్మీనరసింహస్వామి భక్తులకు నిజరూపంలో దర్శనం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా స్వామివారి దర్శనం కోసం పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## కుల గణనకు మోదీ నిర్ణయం-కేబినేట్ గ్రీన్ సిగ్నల్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 30: కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.. దేశంలో కులగణన చేయాలని నిర్ణయించింది. జనభా గణనతో పాటే కులగణన చేయాలని మోదీ క్యాబినేట్ నిర్ణయించింది. కులగణన పారదర్శకంగా చేస్తామని వెల్లడించింది. నేడు మోదీ అధ్యక్షతన కేంద్ర క్యాబినేట్ భేటి జరిగింది. ఈ సమావేశంలో ఈ కుల గణన నిర్ణయం తీసుకున్నారు.. ఆ వివరాలను కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు..

కాంగ్రెస్ పార్టీ కొన్ని రాష్ట్రాలలో కులగణన చేసిందని, అయితే పారదర్శకత లోపించిందని అన్నారు. తాము సర్వే రూపంలో కాకుండా, కులగణనను జనాభా గణనతో పాటు పారదర్శకంగా నిర్వహిస్తామని చెప్పారు.. దాంతో పాటే సిల్చార్-షిల్లాంగ్ కారిడార్‌కు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 166.8కి.మీ మేర రూ.22,864 కోట్లతో కారిడార్ నిర్మాణం, చెరుకు పంటకు కనీస మద్దతు ధర పెంచుతూ నిర్ణయం, క్వింటాకు రూ.355 ఎఫ్ఆర్పీ పెంపు, అసోం-మేఘాలయ మధ్య కొత్త హైవే నిర్మాణానికి సంబంధించి కూడా కేబినేట్ లో నిర్ణయం తీసుకున్నామన్నారు.

## కోటి నష్ట పరిహారం ఇవ్వండి .. బాధితుల డిమాండ్ ను పరిశీలిస్తామన్న హోం మంత్రి

సింహచలం, ఏప్రిల్ 30: సింహాచలం అప్పన్న సన్నిధిలో గోడ కూలి ఎనిమిది మంది భక్తులు ప్రాణాలు కోల్పోయారు. దీంతో పలు కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఇక కేజీహెచ్ ఆస్పత్రిలో బాధిత కుటుంబాలను నేడు హోంమంత్రి అనిత పరామర్శించారు. ఈ సందర్భంగా రూ.కోటి పరిహారం ప్రకటించాలని బాధిత కుటుంబాలు డిమాండ్ చేశాయి.

ఈ సందర్భంగా అనిత మీడియాతో మాట్లాడారు. బాధిత కుటుంబాలు రూ.కోటి నష్టపరిహారం అడుగుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. మృతుల కుటుంబాలకు న్యాయం జరిగేలా జిల్లాల్లోని ఎమ్మెల్యేలమంతా బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రూ.25 లక్షల పరిహారం.. కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని చెప్పిందని తెలిపారు.

అంతేకాకుండా పిల్లల్ని ప్రభుత్వపరంగా చదవిస్తామని హామీ ఇచ్చారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించి బాధిత కుటుంబాలకు అప్పగిస్తామని తెలిపారు. గోడ కూలిన ఘటనలో రాష్ట్ర ప్రభుత్వం కమిటీ వేసిందని.. 72 గంటల్లో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలతో పాటు క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామని అనిత హెచ్చరించారు.

**చట్టపరంగా చర్యలు..**

అలాగే ఈ దురదృష్టకర సంఘటనలో ఎనమిది మంది మరణించారని తెలిపారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. చందనోత్సవానికి భక్తులు భారీ సంఖ్యలో వస్తారని ముందుగానే అంచనా వేసి, అందుకు తగిన ఏర్పాట్లు చేశామని, తాను కూడా రెండు రోజుల క్రితం ఏర్పాట్లను పరిశీలించానని అనిత చెప్పారు. "ఇది ఊహించని ఘటన. గోడ కూలుతుందని ఎవరూ ఊహించలేరు. అర్ధరాత్రి వర్షం పడుతున్న సమయంలో మేం కూడా ఇక్కడే ఉన్నాం, దర్శనం చేసుకుని బయటకు వచ్చాక ప్రమాదం గురించి తెలిసింది. వెంటనే ఇక్కడికి చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నాం. సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం జరగలేదు" అని తెలిపారు.

గోడ కూలిన ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరుపుతామని హోంమంత్రి స్పష్టం చేశారు. కూలిన గోడ నిర్మాణం ఎప్పుడు జరిగింది.. కాంట్రాక్టర్ ఎవరు.. నిర్మాణంలో నాణ్యతా లోపాలున్నాయా.. అనే కోణాల్లో దర్యాప్తు ఉంటుందన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం చాలా సీరియస్‌గా తీసుకుందని, విచారణలో బాధ్యులుగా తేలిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

## కుల వివక్షపై పోరాడిన గొప్ప వ్యక్తి బసవేశ్వరుడు : స్పీకర్ ప్రసాద్ కుమార్



హైదరాబాద్, ఏప్రిల్ 30:లింగ వివక్షతలను రూపుమాపడానికి కృషి చేసిన అభ్యుదయ వాది మహాత్మా బసవేశ్వరుడని రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. బుధవారం మహాత్మా బసవేశ్వర 892వ జయంతోత్సవం సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని ఎన్నేపల్లిలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కుల వ్యవస్థను, వర్ణ భేదాలను, లింగ వివక్షతలను రూపుమాపడానికి కృషి చేసిన అభ్యుదయ వాది బసవేశ్వరుడని కొనియాడారు. కులం లేదు, మతం లేదు, అందరం సమానమే అని నినదించిన వ్యక్తి బసవేశ్వరుడని పేర్కొన్నారు.

మనుషులందరూ ఒక్కటే, కులాలు లేవు, ఉప కులాలు లేవు అని చాటాడు. బసవేశ్వరుడి ఆధ్వర్యంలో ఆనాడే కులాంతర వివాహాలు జరిగాయని పేర్కొన్నారు.

కులాల పేరుతో విడిపోకుండా అందరు కలిసి జీవించే విధంగా హైందవ మతాన్ని సంస్కరించారని తెలిపారు.

కుల రహిత సమాజం కోసం శతాబ్దాల క్రితమే కృషి చేసిన గొప్ప వ్యక్తి బసవేశ్వర మహారాజ్ అని కొనియాడారు.

బసవేశ్వరుని బోధనలను ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని కులాలు, మతాలను సమాన దృష్టితో చూస్తుందని వివరించారు.

మనమందరం బసవేశ్వర మహారాజ్ బోధనలను ఆదర్శంగా తీసుకొని వాటిని నిజ జీవితంలో ఆచరించాలని, అప్పుడే సమాజంలో అందరూ సుఖ, సంతోషాలతో ఆనందంగా జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద్‌పటేల్, బార్‌అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి



హైదరాబాద్, ఏప్రిల్ 30:రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, సంబంధిత అధికారులను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఆదేశించారు. బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి వరి కొనుగోలు, సన్న బియ్యం పంపిణీ అంశాలపై జిల్లా కలెక్టర్లు, పౌరసరఫరాల అధికారులతో రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులు మాట్లాడుతూ..జిల్లాలో 128 వరి కొనుగోలు కేంద్రాల్లో వరి కొనుగోలు ప్రక్రియను మొదలు పెట్టాలన్నారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలతో పాటు కావాల్సిన తాడిపత్రిలు, సంచులు, తేమ యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని అధికారుల సూచించారు. కొనుగోలు కేంద్రాలను సక్రమంగా నిర్వర్తించని వారిని తొలగించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. రైస్ మిల్లర్ల వద్ద బ్యాంకు గ్యారంటీలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. రైతుల వద్ద ధాన్యం కొనుగోలు వారికి అనుకున్న సమయంలో వారి ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఏవైనా సాంకేతిక లోపాలు ఉంటే కూడా సరి చేసుకోవాలని ఆయన తెలిపారు.

## సింహాచలం ఘటనపై కెటీఆర్ విచారం

హైదరాబాద్, ఏప్రిల్ 30: సింహాచలం ఆలయం వద్ద ఈ తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల తన విచారాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద వార్త తనను తీవ్రంగా బాధించిందని కేటీఆర్ పేర్కొన్నారు. మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నానని అన్నారు.

ఈ దుర్ఘటనలో గాయపడిన వారు త్వరగా, పూర్తిగా కోలుకోవాలని తాను ఆకాంక్షిస్తున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఇలాంటి సంఘటనలు అత్యంత బాధాకరమని, బాధితులందరికీ తన ప్రగాఢ సానుభూతి ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

**నేటి కందం- నేటికి అందం**

చిరు జీతమ్ముల తోడుత
చిరిగిన జీవికలు నడుపు
స్వేదశరీరుల్
మెరుగైన రీతి బ్రతుకగ
జరుపంగా వలయు మనము శ్రామిక దినమున్
(మే 1: మేడే శ్రామిక
దినోత్సవం)



-రాధశ్రీ
సెల్:9494481210

## మంత్రి పొంగులేటి కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి

వనపర్తి ఏప్రిల్ 30 : వనపర్తి నియోజకవర్గంలలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభాలు, శంకుస్థాపనలతో పాటు భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వస్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమాల ఏర్పాట్లను బుధవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పరిశీలించారు. మొదటగా కలెక్టర్ కార్యాలయ సమీపంలోని హెలిపాడ్ ను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మెడికల్ కళాశాల విద్యార్థుల వసతి గృహం ప్రారంభ కార్యక్రమం, వనపర్తి ఎంపీడీవో కార్యాలయ సముదాయంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభ కార్యక్రమాలను సందర్శించారు. వర్చువల్ విధానంలో రేవల్లి, ఏదుల శ్రీరంగాపురం తహసీల్దార్ కార్యాలయాల నూతన భవన నిర్మాణాల శంకుస్థాపన, ఎస్సీ బాలికల వసతి గృహ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమ ఏర్పాట్ల కార్యక్రమాలను పరిశీలించారు. పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థుల వసతి గృహ ప్రారంభ కార్యక్రమం ఏర్పాట్లు, అంబేద్కర్ ట్యాంక్ బండ్ నల్లచెరువు కట్ట అభివృద్ధి పనుల శంకుస్థాపన ఏర్పాట్లను పరిశీలించారు. కళ్యాణ సాయి గార్డెన్ లో భూభారతి చట్టం అవగాహన కార్యక్రమం, ముస్లిం మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ, వేసవి శిబిరాలకు క్రీడా సామాగ్రి పంపిణీ ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్డీఓ సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిలోకి దూసుకెళ్లిన కారు.. అయిదుగురు మెడికోస్ తో సహా ఆరుగురు దుర్మరణం

నెల్లూరు, ఏప్రిల్ 30: ఏపీలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు వైద్య విద్యార్థులతో పాటు మరొక వ్యక్తి దుర్మరణం చెందారు.

నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వద్ద అతివేగంగా వచ్చిన కారు ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో వైద్య విద్యార్థులు అభిషేక్, నరేష్‌తో పాటు మరో ముగ్గురు వైద్య విద్యార్థులు మృతి చెందగా, ఇంట్లో ఉన్న వెంకట రమణయ్య అనే వ్యక్తి చనిపోయారు.

నారాయణ వైద్య కళాశాలలో రెండో ఏడాది చదువుతున్న వైద్య విద్యార్థులు కారులో బుచ్చి రెడ్డిపాలెంలో నిశ్చితార్థం కార్యక్రమానికి వెళ్లి అత్యంత వేగంగా వచ్చి అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లింది.

పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీనివాస్ రాజు..

హైదరాబాద్, ఏప్రిల్ 30:కాంగ్రెస్ ప్రభుత్వం ఏపీకి చెందిన ఓ రిటైర్డ్ ఐఏఎస్ ఆఫీసర్‌కు కీలక పదవి కట్టబెట్టింది. సీఎం రేవంత్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి కేఎస్ శ్రీనివాస్ రాజు నియామకం అయ్యారు. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. శ్రీనివాస్ రాజు ప్రిన్సిపల్ సెక్రటరీగా రెండేండ్ల పాటు కొనసాగనున్నారు.

శ్రీనివాస్ రాజు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఆఫీసర్. గతంలో టీటీడీ జేఈఓగా శ్రీనివాస్ రాజు పని చేశారు. తెలంగాణ రాష్ట్రంలో డిప్యూటేషన్‌పై రహదారులు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శిగానూ పని చేశారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో పదవీ విరమణ పొందిన ఐఏఎస్ అధికారి శ్రీనివాస్ రాజు.. తెలంగాణలో రేవంత్ రెడ్డి సీఎం కాగానే ఆయన ప్రభుత్వ సలహాదారుగా నియామకమైన విషయం తెలిసిందే. అప్పట్లో శ్రీనివాస్ రాజు.. బ్యూరోక్రాట్లకు కొత్త తలనొప్పులు తెచ్చినట్లు గుసగుసలు వినిపించాయి. మళ్లీ ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ప్రిన్సిపల్ సెక్రటరీగా శ్రీనివాస్ రాజ్ నియామకం కావడం చర్చనీయాంశమైంది.

ఆంధ్రప్రదేశ్ ఐఏఎస్ క్యాడర్‌లో 2001 బ్యాచ్‌కు చెందిన ఆయన 2011లో వైజాగ్ డిప్యూటీ కమిషనర్‌గా ఉన్న సమయంలో టీటీడీ జేఈవోగా నియమితులయ్యారు. ఏప్రిల్ 20వ తేదీన జేఈవోగా బాధ్యతలు తీసుకుని 2019 జూన్ వరకు ప్రభుత్వాలతో సంబంధం లేకుండా ఎనిమిదేండ్ల రెండు నెలలపాటు పనిచేశారు. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి, చంద్రబాబు నాయుడు ప్రభుత్వాల్లో జేఈవోగా విధులు నిర్వహించి, టీటీడీలో తనదైన ముద్ర వేశారు.

అయితే 2019లో జగన్ ప్రభుత్వం వచ్చాక ఆయన ఇంటర్ కేడర్‌పై తెలంగాణ రాష్ట్రానికి వచ్చారు. తెలంగాణ నాలుగేండ్ల పాటు రహదారులు భవనాల శాఖ ముఖ్య కార్యదర్శిగా విధులు నిర్వర్తించారు. 2024 మార్చి నెలతో డిప్యుటేషన్ గడువు ముగియడంతో



పొడిగింపునకు క్యాట్‌ను ఆశ్రయించారు. అనుమతి రాకపోవడంతో ఏపీకి రాక తప్పలేదు. గత మే నెలలో ఏపీ సీఎస్‌కు రిపోర్టు చేశారు. టీటీడీ ఈవోగా వచ్చేందుకు తీవ్రస్థాయిలో ప్రయత్నాలు చేసినా కూటమి ప్రభుత్వం శ్యామలరావును ఈవోగా నియమించింది. 2024 జూన్ నెలలో శ్రీనివాసరాజు స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు.

## ప్రధాని మోడీ రష్యా పర్యటన రద్దు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 30:ప్రధాని మోడీ వచ్చే నెలలో వెళ్లవలసిన రష్యా పర్యటన రద్దు అయింది.. మే తొమ్మి దో తేదిన రష్యా విక్టరీ డే వేడుకలో పాల్గొన వలసిందిగా ఆ దేశ అధ్యక్షుడు పుతిన్ మన ప్రధాని మోడీ ని ఆహ్వానిం చారు.. దీనికి అంగీకరించిన మోదీ పర్యటనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చా రు.. అయితే పహల్గామ్ సంఘటనతో పాకిస్థాన్ తో ఉద్రిక్తల పరిస్థితులు నెలకొన డంతో విదేశీ పర్యటనను రద్దు చేసుకు న్నట్లు పిఎంవో కార్యాలయం ప్రకటిం చింది.. అయితే భారత్ తరుపున మరో బృందాని రష్యాకు పంపనున్నట్లు పేర్కొంది.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 1456వ రోజు 'టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి' అనే అంశంపై పలువురు కవులు తమ కవితలను పంచుకున్నారు. కవితల సాధన చేస్తున్న కవులందరికీ అభినందనలు. 'టూరిస్టులపై ఉగ్రవాదుల దాడి' అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం.



**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం**
అడ్మిన్ & ఏకాంశ కవిత్వ నిర్వహణ:
**-డా॥రాయారావు సూర్యప్రకాశ్‌రావు,** 9441046839

## ఇంటిదొంగలు

అందాల సీమ
మినీ స్విట్జర్లాండ్‌లో
ఉగ్రవాదులు
శిఖరాగ్రం చేరుతున్న
విచ్ఛిన్నకర శక్తులు
అమానుషంగా
యాత్రికులపై తూటాలు
ఆకుపచ్చని కాశ్మీరం
రక్తధారలతో ఎర్రబడి
శోకంతో విలాపం.
ఆక్రందనలతో
హాహాకారాలతో
పురుషులనే టార్గెట్ గా
ముష్కరులు సైనిక దుస్తుల్లో
ఐదుగురి చేతుల్లో
ఇరవై ఎనిమిది మంది మృతి
గాయాలతో గాలిలో దీపాలు.
తెలుపుతోంది
ఇంటిదొంగల పన్నాగం
సహనం శాంతి ఓర్పు అంటూ
ధర్మరాజులా ఉండే కాలం కాదు
కట్టడితో మట్టు బెట్టకపోతే
పాముకు పాలుపోసిన చందం
ఆగదు మరణ మృదంగం
అనాదిగా దేశంలో జరుగుతున్న
కుట్రలు కుతంత్రాలు
చరిత్ర చూపుతున్న సాక్ష్యాధారాలు
అంతఃశత్రువులతో బహుపరాక్.

**-ఎ.రాజ్యశ్రీ**

## ముష్కరుల ఉత్పత్తికి కొరివి

ముష్కరుల అకృత్యాలు
గతంలోనూ
ఇప్పుడూ
జరుగుతూనే ఉన్నాయి
నిన్నా నేడూతో ఆగేవి కావు
రేపటి రోజుకీ పాకుతుంది జాడ్యం
శాశ్వత పరిష్కారం అవసరం.
ముష్కరుల వెనుక
ఉగ్రవాద సంస్థలు
వాటి వెనుక కొన్ని దేశాలు
నిరంతరం పనిచేస్తూ
ముష్కరులను ఉత్పత్తి చేస్తున్నాయి.
మతం ముసుగులో కుటిల పాలకులు
మనుషుల మనోభావాలను రెచ్చగొట్టి
అధికారాన్ని కైవసం చేసుకుంటూ
ఉగ్రవాద సంస్థలను పోషిస్తూ
పబ్బాన్ని గడుపుకుంటారు.
కుటిల పాలకుల చేతుల్లోని
ఉగ్రవాద సంస్థలు
బడుగు నిరుద్యోగులను చేరదీసి
మతం పేరిట లేనివి నూరిపోసి
పరమతస్తులను చంపితే పుణ్యమని
పోరాటంలో చస్తే స్వర్గమని
మత్తును జొప్పించి
సమాధిస్థితిలోకి పంపి
తమ చేతుల్లో
రిమోట్ కంట్రోల్ లా పెట్టుకుంటారు
అలా తయారైన వారే ముష్కరులు.
కుటిల దేశాల గుప్పిట్లో ఉగ్రవాద సంస్థలు
ఉగ్రవాద సంస్థల చేతుల్లో ముష్కరులు
ముష్కరుల చేతుల్లో అమాయకుల ప్రాణాలు
మానవ రక్షణకు
ముష్కరులను కాదు
వారి ఉనికికి ప్రేరేపిస్తున్నవారి
పీచమణచాలి
ముష్కరులు మటుమాయం అవుతారు.

**-విత్తనాల విజయకుమార్**



## ఉగ్రవాదులు

అందాల స్వర్గ సీమ
సుందర కాశ్మీరంలో
ఉగ్రవాదుల దాడి
మానవత్వపు మనసులేక
యాత్రికులపై దాడి
మంచు బిందువుల పందిరిలో
ఎద పులకించగా
అందాలను ఆస్వాదించాలని
మైమెరపుతో పరవశించాలని
కన్నకలలు
హిమాలయ శిఖరసౌందర్యం
కొండాకోనల్లో ప్రవహించే
గలగలా పారే సెలయేరుల రవళి
పచ్చని ప్రకృతి ఒడిలోని
అందాలసీమ
రక్త సిక్తమైన గుండెలను పిండేసిన వైనం
సైనికుల్లా వచ్చి
ఎంతోమంది మృతికి కారణమయ్యారు
ఆక్రందనలు అశ్రువులు..
నదిగా ప్రవహించిన రక్తపుటేరు
ఓర్పు సహనం అంటూ
వేద కాలంనాటి మాటలు చేష్టలు కాదు
కట్టడి అవసరం
శత్రువులను మట్టుపెట్టాలి
మరణమృదంగ ధ్వనిరాగాలు
ఆలాపన చేస్తూనే వుంటాయి
మన అశ్రువులు ప్రవిస్తూనేఉంటాయి.

**-ఆర్. రమాదేవి**

## ఐకమత్యంతో..

నివురు గప్పిన నిప్పులా
రాజుకుంటున్న
మతోన్మాదం నగ్నంగా
విరుచుకుపడింది
కాశ్మీర్ అందాలను
ఆనందించాలని వచ్చిన
నిరాయుధులైన పర్యాటకులపై
తూటాలు పేల్చింది మతమౌఢ్యం.
గుండెలను చీల్చింది
రక్కసిలా నరమేధం పైశాచికంగా.
కశ్మీర్
అందాల ఆనందాలకు నిలయమని
జాతికి కీర్తి శిఖరమని
ఆధ్యాత్మిక భావాలకు పుట్టినిల్లని
దివి భూమికి దిగి వచ్చిన స్వర్గసీమని
ఊహల పల్లకిలో ఊయలలూగుతూ
కొండల కోనల కొమ్మల రెమ్మల
మంచు దుప్పట్లు కప్పుకున్న
ప్రకృతి కన్నియ
పరువాన్ని ఆస్వాదిస్తూ
తమను తామే మరిచిపోయిన
తన్మయ పరవశంలో.
మతమౌఢ్యాన్ని నింపుకొన్న
ముష్కర మూకలు విరుచుకు పడ్డాయి
మతి తప్పిన మతోన్మాదులు
గతి తప్పిన ఉన్మాదంతో
తూటాలను పేల్చాయి
ఏ మతం నీదని ప్రశ్నిస్తూ
అమానుష పైశాచికతత్వంతో
నిరాయుధులను
అత్యంత దారుణంగా
మృత్యు గహ్వరంలో పడదోశాయి.
చంపొద్దని అర్థిస్తున్నా
ఒక్కొక్కరిని తూటాలతో
శరీరాల ఛిద్రం
రక్తపుటేరుల ప్రవాహం
మతోన్మాదం పేట్రేగిన మారణ హోమం
నరమేధంతో
మంచు శిఖరాల అభిషేకం
రుధిర సిందూరంతో.
ఎన్నటికీ మానని
గుండె గాయమిది
ఎప్పటికీ చెరిగిపోని మచ్చఇది
మది రోసిన తంత్రమిది
తిరిగి రాని చెంపదెబ్బయే
దీనికి సమాధానంగా
భరతజాతి ఒకటేనంటూ
ఎదురు దెబ్బ తీయాలి!
మనమందరం ఏకమై
ఐకమత్యంతో!.

**-పి.పద్మావతి**

## ఎప్పుడు పడనుందో!

చల్లగా మంచు వర్షనీ
కురవాల్సినచోట
ఉక్కు తూటాల వర్షం కురిసింది
ఒక్కసారే కశ్మీర్ నిర్ఘాంతపోయింది
పొరుగు దేశం పగలబడినవ్వింది
ప్రపంచమనీతా వింతగా చూస్తోంది.
ఏ ఒక్కరికీ
హాని తలపెట్టని దేశం మనది
శాంతి కాముకులు మన దేశ ప్రజలు
ఒక చెంప పగలగొడితే
రెండో చెంప చూపించే
మనస్తత్వం మనది
ఉగ్రవాదం జోలికే పోని
భారతదేశం మనది.
అమాయకులను
బలి తీసుకున్న అమానుషం
భర్త తలను ఒళ్లో పెట్టుకొని
ఏడుస్తున్న మహిళ
కడుపు తరుక్కుపోతోంది
పిల్లలను చూస్తుంటే
ఎవరిపై ఈ ప్రతీకారం
ఎందుకీ ఉగ్రవాదం
అమాయకులను
బలి తీసుకొనే పైశాచికం.
భూమి పైన ధర్మం
ఎప్పుడూ నశిస్తుందో
అవతార మెత్తుతానన్నాడు
శ్రీకృష్ణ భగవానుడు
ధర్మదేశం మీద దాడులు
ఎవరికీ మంచివి కావు
వినాశకాలే విపరీత బుద్ధన్నారు పెద్దలు
మళ్ళీ ఒక ఆకస్మిక దాడి
ఉగ్రవాదులపై ఎప్పుడు పడనుందో
వేచిచూడాలి.

**-కందుకూరి మనోహర్**

## అనుకోని ఘాతుకం

వేసవి సెలవులు
అందాల కాశ్మీరం
మినీ స్విట్జర్లాండు
అనంతనాగ్ జిల్లా పహల్ గాం
దేశ విదేశీ పర్యాటకులతో
కిక్కిరిసిన ప్రదేశం
సుందర ప్రదేశవిహారంలో
మైమరచిన యాత్రికులు
ఉగ్రవాదం కొంతవరకూ
సద్దుమణిగిందనుకుని
ఆదమరచిన వేళా
ఆకస్మాత్తుగా విరుచుకుపడి
ఇరవైమంది అమాయకుల బలి
రమణీయ ప్రకృతి
ఆహ్లాదకరమైన పచ్చిక బయళ్ళు
ఆనందంగా ఆస్వాదించే వారిని
తుటాలకి బలిచేసి
భయభ్రాంతులకి గురిచేసి
పైశాచిక ఆనందం
సైనికదుస్తుల్లో రాక్షస కృత్యం.

**-మోటూరి శాంతకుమారి**

## పరిష్కారం

ఉగ్రవాదదాడిలో
ఊపిరుల ఆవిరి
అనుకోని ఘటనతో
జనాల ఉలికిపాటు.
అమాయక ప్రాణాలతో
చెలగాటాలు
ఉనికి కోసం
అసాంఘిక మూకల
అకృత్యాలు
రక్తాన్ని తాగడమే
అలవాటు చేసుకున్న
క్రూర కళేబరాలు.
చల్లటి పహల్గాంలో
వెచ్చటి నెత్తురు
ఉగ్రవాదుల ఆటలో
విధి వంచితుల బలి
దేశం శోకసంద్రం
నివాళి అర్పించి
కన్నీటి చుక్కరాల్చడమేనా
పరిష్కారం...!.

**-పత్తిపాటి రూపలత**

## ఘోరం

ఏం రాయను?
దేనితో రాయను?
ఎన్నో కలలతో
చిక్కని, చక్కని రక్తంతో
ఆరోగ్యంగా ఆనందంగా
సంతోషం కోసం వెళ్ళిన
అమాయకుల రక్తం
వెల్లువలై రోడ్డుపై ప్రవహిస్తుంటే
ఆ రక్తంతో లిఖించనా
వారి ఆర్తనాదాలు!.
రాక్షస జాతి మేలు
విచక్షణారహిత
విధ్వంసకారులకన్నా
ఎన్ని కాపలాలున్నా
ఎక్కడ ఈ లోపం.
చేనే కంచమేసిందా?
ఊహించని ఈ ప్రాణ నష్టం
ఎంత కష్టం!
నరహంతకులను
వారి పంథాలోనే శిక్షించాలి.

**-డా.సి.వసుంధర**

## మరణయాతన

చిన్న భావోద్వేగం
ఒకింత ప్రశాంతతకై
పర్యాటక క్షేత్రం వెళ్తే
ముష్కర తూటాలకు
గాలిలో ప్రాణాలు.
మతోన్మాద పిచ్చితో
తోటివారి ప్రాణాలను
తీసే హక్కు ఎవరిచ్చారు?
తిరిగి ప్రాణాన్ని తేగల శక్తి లేనప్పుడు
చంపే హక్కు ఎక్కడిది?
ఒకరి ఆనందాన్ని
చిదిమేసే హక్కు ఎక్కడిది?.
మానవ మృగాలకు
పాలు పోసి పెంచారే
బంధుమిత్రుల ప్రీతి
భావోద్వేగాలు తెలియదా?
అక్కా చెల్లెళ్ళు లేరా?
అమ్మ పాలు తాగలేదా?
నర రుధిరాన్ని తాగి పెరిగారా?
ఇలాంటి అవినీతిపరులకు
విశ్వంతో పనిలేదు
ప్రాణభీతి వీరికి తెలియాలి
మరణయాతనేంటో తెలియాలి.

**-ఎం.వీరకుమారి**



## ఏ వాదానికి చెందని వాదం

అమానుషంగా మూర్ఖ ప్రకోపాలతో
అమాయకులపై దాడి
రాక్షస నైజం
విద్రోహక చర్యల
స్వార్థ నేతలు
ధర్మమనే పవిత్ర నీతిని
భ్రష్టు చేసి
వినాశాల కొనిపోయే
దానవులని ఏరి పారేసే
దమ్ములు మనకంతా కలగాలి.
పామును పాలుపోసి పెంచే మనం
దౌర్భాగ్యాల తులతూగుతే
విషపు జ్వాలల్లో
ఆహుతి అవుతూనే ఉంటాం.
అరాచకాలకు పాల్పడుతున్న వారికి
మనమే తోడ్పడుతున్నాం
అడ్డుతోవల యువతని
మనకు అందకుండా చెయ్యటం
చవకగా దొరుకుతున్నాయని
వారినే ఆశ్రయించడం
మత మార్పిళ్లు
ఉగ్రవాదులకు మేత.
మనం వేళ్ళనే పెకలించకపోతే
బలిపశువులు అవుతూ
మన జుట్టును
వాళ్ళ చేతుల్లో పెట్టడమే!.

**-రాజప్ప**

## ధర్మయుద్ధమే సాగిద్దాం

కర్కశ మూకలు
మానవ మృగాలు
మానవత్వహననానికి
పూనుకొని
విధ్వంసం సృష్టించాయి.
అమాయకులపై
పంజావిసిరి
ప్రాణాలు బలిగొని
నెత్తుటి మరకలను
మానవతా సున్నిత
హృది కమలంపై మిగిల్చాయి.
అందాల అవని మేనిపై
అకృత్యపు జాడలను
ముద్రించాయి.
ఉగ్రమూకల దొంగదాడి
భీతిల్లిన జనావళి
జాతి మనోధైర్యం
సన్నగిల్లాలని
పొరుగున పొంచివున్న
శత్రువు కుయుక్తి.
శాంతి సహన సామరస్యాలతో
మెలగు
జాతి జాగృతమైతే
తప్పదు తప్పదు
పరాభవం
పంతం పడితే
ప్రతినబూనితే
వేయింతల మనోబలంతో
వడిగా.. వాడిగా
సమైక్యంగా జాతి కదిలితే
ధర్మయుద్ధమే సాగించి
శాంతియుతంగానే
కట్టడి చేస్తే.
ముష్కరమూకలుతోకముడుస్తయ్
సరిహద్దులకావల
పీనుగులై తేల్తయ్.
పొరుగున పొంచిచూస్తున్న
'దుష్మన్' వెన్నెముకలో
పూసలు కదిలి
కూల్తది మరెన్నడో
నిటారుగా నిలబడలేక
తలవాల్చి దాసోహమంటది.


**-మధు జెల్ల**

## ఉగ్రవాదాన్ని ఊదెయ్యాలి

భూతల స్వర్గం ఇప్పుడు
దుఃఖ నదినిదాటుతుంది
పరుచుకున్న పచ్చని తివాచీలు ఇప్పుడు
తనువంత తూట్లుపడి తల్లడిల్లిపోతుంది
పుడమి పై పులకరించే ప్రకృతి ఒడి
ఇప్పుడు రక్తపు ధారలతో తడుస్తుంది.
మస్తిష్కంలో మతం వేర్లను దించుకొని
మదినిండా విద్వేషపు గంధాన్ని పూసుకొని
మనిషి తత్వాన్ని మూటకట్టి
అట్కు మీద పెట్టి అమాయకులపై
మరణ శాసనాలను లిఖిస్తున్నారు
తెల్లని మంచుకొండలపై
ఎర్రటి సింధూరాన్ని
అద్దుతున్నారు
ఏ మతం చెప్పింది
నవ వధువు నుదిటి బొట్టును చెరిపి
రక్తపు ముద్దగా మార్చమని
ఏ గ్రంథం నేర్పింది గన్ను పట్టి ట్రిగ్గర్ నొక్కి
పరమత జనులకు పాడెక్రలు పేర్చమని
ఏ షరియత్ , ఏ శ్లోకం బోధించింది
సాటి మనుషులకు సావు కీర్తనలు పాడమని
ఏ మసీదు ఏ మందిరాలు సెలవిచ్చాయి
ఊపిర్లులూదేసి శవాల దిబ్బగా మార్చమని
నింగికిలేదు నేలకులేదు పారుతున్న
సెల ఏరుకు లేదు వెల్తుతున్న భానుడికి లేదు
కాలుతున్న కట్టెకు నీడనిస్తున్న చెట్టుకు
లేదు ఏ మతం ?
మరీ ! మనిషికెందుకు
ఈ మరుగుజ్జు తనం ?
పుర్రెల్లో పాతుకున్న మతం మత్తును
ఫినాయిల్ తో కడుక్కోవాలి
మూసుకుపోయిన
మానవత్వపు తలుపులను
బార్లా తెరుచుకోవాలి
ఇరుకు మనసులను విశాలం చేసుకొని
ఉగ్రవాదాన్ని ఊదెయ్యాలి
రాజకీయ రచ్చబండకు ఫుల్ స్టాఫ్ పెట్టాలి



**-తాటిపాముల రమేశ్ ( తార )**
7981566031



## భద్రకాళి

వాడెవడు
మనబిడ్డల్ని
పొట్టన పెట్టుకొంటాడా
వాడెవడు
మన దేశంలో
తుపాకులు పట్టుకొని
తిరుగుతాడా
వికృత వికటాట్టహాసం
చేస్తాడా! కారుకూతలు కూస్తాడా!
ఇక్కడ చూస్తూ ఊరుకోవాలా
బతుకుల్ని ప్రాణాల్ని
జీవితాల్ని నూరేళ్ళకలల్ని
వాడి మత పిచ్చికి
బలి చేయాలా
తల్లులల్లాడాలా
భార్యలు ఆక్రోశించాలా
వాడు ఇక్కడ
నెత్తుటి స్నానం చేస్తాడా
దశాబ్దాల అభద్రతా
భావానికి నీరు పోస్తాడా
శాంతిని అహింసనీ
బలహీనతగా
భావించాడా
సహనాన్ని
చేతకానితనంగా
ఊహించాడా
వాడిక ఉండడు
వాడి మూలాలుండవు
కన్న బిడ్డల్ని కాచుకోవడానికి
జుట్టుముడి వేసి
భరతమాత లేచింది
ఆదిశక్తిలా భద్రకాళిలా
లెక్కలు తేల్చేస్తుంది
చుక్కలు చూపిస్తుంది




**-మంకుశ్రీను**
9347100598

పుస్తక సమీక్ష

# బడే నా లోకం అంటున్న డా॥ శ్రీమతి సమ్మెట విజయ

నలుగురు నడిచిన దోవ కాకుండా, కొంచెం విభిన్నంగా ఆలోచించటం సాహితీ సృజన కావించటం డా॥ (శ్రీమతి) సమ్మెట విజయ ప్రత్యేకత. వీరు రచయిత్రి. అధ్యాపకురాలు, కవయిత్రి పరిశోధకురాలు. తన బోధనానుభవం లోంచి పిల్లలకు కథలు వ్రాయకుండా, ఏకంగా ఒక నవల రాసారు. ప్రథమ పురుషలో నడిచిన ఈ నవల ఎంత సహజంగా ఉందంటే- ఇదో కాల్పినిక నవల అనుకోలేము. కథ వివరిస్తోన్న మీనా టీచర్ ఎవరో కాదు, రచయిత్రే అన్నంత సహజంగా ఈ రచయిత్రి ఈ నవలని రూపొందించారు. రచయిత్రి స్వానుభవాలే మనకు మన ప్రక్కన కూర్చుని చెబుతున్నట్లు అనుభూతిస్తాము ఈ బాలల నవల చదువుతోంటే!

మీనా అను యువతి ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అయి, నెమ్మది నెమ్మదిగా తన సరళ స్వభావంతో వృత్తియెడ ఆరాధనాభావంతో పనిచేసి అటు విద్యార్థుల ఇటు సహ ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు దిలావర్‌గారి ప్రేమాభిమానాలు చూరగొనటం ఇతివృత్తం.







ప్రతులకు:
డా॥ సమ్మెట విజయ
ఫ్లాట్ 301,
ఇ.నెం.12-5-103/3,
శ్రీకళాసాగర్ అపార్టుమెంట్స్,
విజయపురి కాలనీ,
తార్నాక, సికింద్రాబాద్-500 017. సెల్: 9989820215


మీనా ఆ ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ అవుతుంది. క్లాసులో పిల్లల మధ్య కలిసిపోయి, వాళ్ళ ఆలోచనా సరళీ అర్థం చేసుకుని, పాఠాలు శ్రద్ధగా వినేట్లుగా, దుర్వ్యసనాల దోవ పడుతోన్న పిల్లలను సానునయంగా ఆ వ్యసనాలు, దొంగతనంలాంటి చెడు బుద్ధులు మంచివి కావని విడనాడాలని చెబుతుంది. తోటి టీచర్లతో సహానుభూతితో మెదులుతూ, మీనా టీచర్ అంటే తమ అక్కో లేదా చెల్లో అన్నంత దగ్గరితనం తెచ్చుకుంటుంది. ప్రధానోపాధ్యాయుడు దిలావర్‌కు తలలోని నాలుకలా మెదుల్తూ ఆయన అభిమానాన్ని పొందుతుంది. స్కూల్లో వక్తృత్వ పోటీలు, ఆటల పోటీలు,ఆన్యువల్‌డేలు సైన్సు ప్రదర్శనలు వంటి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించి వారికి ప్రేమ పాత్రురాలు అవుతుంది. రోహిత్‌లాంటి దుడుకు విద్యార్థులను తన దారికి తెచ్చుకుంటుంది.

కొందరు విద్యార్థుల ఆర్థిక దుస్థితికి చలించి తన చేతనయినంత సాయం చేస్తుంది. ఆడ విద్యార్థులకు 'పీరియడ్స్' లాంటి విషత్కర పరిస్థితుల్లో అవగాహన కల్పిస్తుంది. రుషిత లాంటి పిల్లలకు దొంగతనం మంచిది కాదు అన్న అవగాహన కల్పిస్తుంది.

2019-2021 మధ్యకాలంలో కోవిడ్ మహమ్మారి ప్రపంచాన్నే అతలాకుతలం చేసిన వేళ ఆన్‌లైన్ క్లాసులు నిర్వహిస్తుంది మీనా. నవలలో వివరించిన మంచి మంచి వాక్యాలు పాఠకుడిని ఆకట్టుకునేలా ఉన్నాయి. ఉదా॥ పిల్లలకు ఆటలు ఆటవిడుపు (పే.18) మట్టిలో మాణిక్యాలు. ప్రోత్సహిస్తే ఏ ఉన్నత శిఖరాలు అందుకుంటారో (40) వృత్తిలో పెనవేసుకున్న బంధం (47) ప్రశంసలు ఆనందాన్ని, శక్తిని ఇస్తాయి (62) పని నేర్చుకోవాలి గాని నేర్చుకున్నాక ఎంత(తో) సులువు (63) చిన్న ప్రోత్సాహం మరింత బాగా వచ్చేందుకు దోహదం చేస్తుంది (73) పెద్ద పెద్ద ఆర్భాటాలకు పోవద్దని గుణపాఠం కరోనా నేర్పించింది (73) యువత గురించి- "మనం గమనించకపోతే, పానీపూరీ ఇచ్చేవాడు సమోసా కొనిచ్చేవాడూ, వాళ్ళ దృష్టిలో హీరోలయిపోయి ఎక్కడికి పిలిస్తే వెళ్తారేమో ఈ అమ్మాయిలు (80) లాంటి వాక్యాలు రచయిత్రి నిశిత దృష్టికి నిదర్శనాలు.

బడి, చదువు మీద రచయిత్రి 'ఇన్వాల్వుమెంటు'కు నిదర్శనాలు. రాగిని అనే విద్యార్థి గురించి చెబుతూ 'బడే నా లోకం' ఎందుకో విసుక్కోవాలనిపించలేదు. బుల్లి తల్లిలా కనిపించింది (32) ఇన్ని రోజులు ఇంట్లో ఉంది పొందలేనిది బడికి వస్తే అదేంటో ప్రాణం లేచి వచ్చినట్లుగా ఉంటుంది (50) పిల్లలు లేని పాఠశాల మాకస్సలు నచ్చలేదు' (69).

కేంద్ర సాహిత్య అకాడమీ బాల సాహిత్య పురస్కార గ్రహీత శ్రీ పత్తిపాక మోహన్, తన ముందు మాటలో చెప్పినట్లు- 'బడే నా లోకం', నవలకు దిల్ సే ఖుషామదీద్! డా॥ విజయకు శుభాకాంక్షలు



**- కూర చిదంబరం**
సెల్: 8639338675

## సునందామృతం

### దర్పణ ప్రతిబింబ న్యాయము

దర్పణము అంటే అద్దం.ప్రతిబింబము అంటే ఒక వస్తువు యొక్క ప్రతిరూపం లేదా ఛాయ,నీడ అనే అర్థాలు ఉన్నాయి.

దర్పణ ప్రతి బింబ న్యాయము అంటే అద్దంలోని ప్రతి రూపం వలె అని అర్థం. అద్దం మోసం చేయదు.మనం ఎలా ఉన్నామో అలాగే చూపిస్తుందనే అర్థంతో ఈ దర్పణ ప్రతిబింబ న్యాయమును ఉదాహరణగా చెబుతుంటారు .

అసలు అద్దం ఎందుకు ఉపయోగిస్తాం. మనల్ని మనం చూసుకోవడానికేనా? వ్యక్తిగత వస్త్రధారణ సమయంలోనేనా? అలంకరణలోనా ..!.

ఇందుకోసమే అయితే అద్దం గురించి అంతగా చెప్పుకోవాల్సింది ఏమీ లేదు.

మనం నిత్యం ఉపయోగించే అద్దాన్ని అంతరంగంగా మార్చుకొని చూద్దాం.

అప్పుడు ఏం జరుగుతుంది? మన ముఖాన్ని ఎంత స్పష్టంగా చూపిస్తుందో, మన మనసును కూడా అంతకంటే స్పష్టంగా చూపిస్తుంది.

మనం చేసే తప్పులు, ఒప్పులను కండ్లకు కట్టిస్తుంది. మనలోని మంచి గుణాలను మెచ్చుకుంటూనే, విపరీత భావాలను చిత్రిక పడుతుంది.

ఎవరికీ తెలియకుండా తప్పులు చేస్తూ పైకి ఎంత గొప్పగా ప్రవర్తించినా అంతరంగం అనే అద్దం ముందు తలదించుకోవాల్సిందే.

అందుకే వేమన ఇలా అంటాడు.

"అంతరంగమందు నపరాధములు చేసి/ మంచివానివలెనె మనుజుడుండు/ ఇతరులెరుగకున్న నీశ్వరుడెరుగడా? విశ్వధాభిరామ వినురవేమ."

అలా తప్పులు చేసిన వ్యక్తిని ఇతరులు త్వరగా గుర్తించలేక పోవచ్చును కానీ అంతరాత్మ అనే అద్దమునే ఇక్కడ ఈశ్వరుడుగా భావించాలి.

ఎవరిని మోసం చేసినా అంతరాత్మను మోసం చేయలేం.ఆ అద్దం మనసు గల్లా పట్టుకొని నిలదీస్తుంది.

చేసే తప్పులకు శిక్ష అనుభవిస్తావని హెచ్చరిస్తుంది.

అద్దం అంతరాత్మ అనే న్యాయాధికారే కాదు. ఓ మంచి నేస్తం, హితైషి కూడా.

మనం ఏడిస్తే స్నేహితునిలా అదీ ఏడుస్తుందే తప్ప వెక్కిరించదూ, నవ్వదు. మన స్వచ్ఛమైన నవ్వుకు మురిసిపోతూ ప్రతిరూపమై మరింత స్వచ్ఛంగా నవ్వుతుంది.

అద్దం గురించి చెప్పేటప్పుడు ఫలానా వ్యక్తి మనసు అద్దం లాంటిదనీ, ఎవరైనా సూటిగా మనవైపు చూడకుండా అబద్ధాలు చెప్పే వాళ్ళ మీద అనుమానం వస్తే అంటుంటాం. "నిజం చెబుతున్నావో అబద్దం చెబుతున్నావో ఒక్క సారి అద్దంలో చూసుకో నీకే తెలుస్తుందని ".

ఇలా అద్దం మన కనిపించే ప్రతిబింబాన్నే కాదు కనిపించని హృదయాన్ని కూడా స్పష్టంగా చూపిస్తుంది.

కాబట్టి రోజుకు ఒక్కసారైనా అద్దంలో మన మోహంతో పాటు మనసును తరచి తరచి చూసుకుంటే మనం ఎలా ఉండాలో, ఎలా ఉండకూడదో చెబుతుంది.

నిత్యం అలా చూసుకోగలిగిన వ్యక్తి మనిషిగా కాకుండా మానవీయ విలువల కాంతి నింపుకుని వెలుగులు పంచుతాడు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.ఇదే కదా! "దర్పణ ప్రతిబింబ న్యాయమంటే"...



**-పురిమళ్ల సునంద**
9441815722

## తెరలు తరులు

మనసు వరించిన మెరుపు ఊహ
తలపున దాగిన మరుల సోయగం
స్వంత జగతిన కదలాడే వర్ణరేఖలు
కలలే దృశ్య మాలికల చిత్రనగరం.

అతీతాలిచ్చు సౌందర్యహేళ సుకల
గగన మేఘం వీధి మలుపై కదలాడు
భవిత కానగ మరులూర స్వప్న సాక్షి
మనసాడే మహిమల్లో పూల లహరి.

రివ్వున ఎగిరే ప్రేమ చిలుక తనువై
గెలుపు మలుపు ముంజేతి రత్నమై
అదృష్టమానంద తెరల నను గప్పిన
కలల రాదారి స్వాగతించె.. తీవిన్గని

**-గజ్జెల శ్రీనివాసులు,** నంద్యాల.

## ఆశల రేఖలు

నీలిమై ఆకాశం తెరలేసిన మార్గం,
కలల రూపంలో కాసేపు స్వప్నార్కం.
చిరునవ్వుల జాడలే అడుగుల చప్పుడై,
ఆశల రేఖలే గమ్యం చూపించే.
మనసు గంభీరంగా గాలిలో ఎగిరే పతంగా,

## లక్ష్యసిద్ధి సాధన

మన ఆశయం ఏదైనా.. లక్ష్యమే మూల సూత్రం
కవనం పండాలంటే పదధారే మూల మంత్రం
అక్షర పేర్పులాటాడవలె శ్వాసగా.. ధ్యాసగా.
ఆ ఆటలోనే నిదురమ్మకౌగిట వాలాలి
కలలు కనాలి.. కలలే లక్ష్య గమన వేదిక
ఆ వేదికలలో సంకల్పమనే మనో యజ్ఞం
పూవుకు తావివోలే సహజ వనరు తో గమ్యం
శూర ధీర వీర తథాది మకుట ధారణ
కృష్ణార్జునులై..నా..రామలక్ష్మణులైనా...
సంకల్పంతో తాదాత్మ్యం పొందుటే తత్కర్త్వం
కలల బాటలో ఆటగాడైనా..పాటగాడైనా
దేశభక్తులై నా..భారతరత్న లైనా.లక్ష్యసిద్ధి.

**-యక్కంటి పద్మావతి,**

దాని తీరం తెలియని ఆశల సంగతంగా.
గొడుగులా కాంతి చిమ్మే ధైర్యపు తారగా,
కలల బాటలో ప్రతి నడక ఒక త్యాగ వీర గాథ.
కలలే కాదు, వాటి కోసం వెళ్ళే దారిలో,
పతనాలూ ఉంటాయి, పునర్నిర్మాణాలూ.
ఆ దారి ఎప్పుడు ఒంటరిది కాదు,
ప్రతి కల వెనక ఒక గుండె ఉంది,
నిరంతరం దాని వెంట నడిచేది.

**-పాల. కుమారస్వామి (రవి),** వరంగల్

## కవితార్చన



అడ్మిన్: **డా॥రాధాకుసుమ**
సెల్:99892 41319

"కుసుమ ధర్మన్న కళా పీఠం" సంస్థ ప్రతిరోజు కవిత్వ రచన చేయిస్తుంది. అందులో ముఖ్యమైన కొన్ని కవితలను నేటినిజం పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం..
-సంపాదకులు

## కలల వెలుగు

కలల బాటలో కాంతుల జిలుగు,
కడలి ఆశల కెరటాల పరుగు?
పాదాల మాటలో పరవశ గానం,
పయనం సాగించే ప్రేరణ జ్ఞానం.
నిదురలో మెరుస్తున్న నక్షత్ర హారం,
నవతరంగ గాథలో నిత్య పరారం
చలించని లోకమూ చలిస్తది ఎరుగ,
చీకటి దారిలో వెలుగు పరచగ.
ఆశల పంథాలో ఆత్మ వెలుగు,
అదృశ్య కిరణమై అక్షయ వసంతం
కలలే బాటై కదలే జీవం,
కలలోనే ఉంది జీవితం పరమార్థం

**-దూత రామకోటేశ్వరరావు,**8886910899

## ఆశల దీపాలు

ఆశల దీపాలలో వెలుగులంటి కలలెన్నో
కలల గూటిలో అందమైన భావాలు ఎన్నో
పలకరించే ఆత్మీయ బంధాలు ఎన్నో
జీవితం అంటే కల్లోల కెరటం కాదులే
అనుకుంటే వసంత గీతమల్లే
మురిపించులే
కలకాలం నిలిచేదా
జీవితం జగత్తులో శాశ్వతమై
కలల బాటలో చేరలేని గమ్యం ఊరించులే.
కలగానే ముగిస్తే జీవితం ఏముందిలే
విజయ బాటలో ఆశయ సాధన ఆత్మస్థైర్యమే
రంగుల వలయం
లక్ష్యం గురి తప్పని బాటలో
నడిపించే పూలబాట ఫలవంతమే.
నడిచే దారిలో ముళ్ళున్నా దాటలిలే
మట్టిపరిమళమే కాదు కొండా,
కోన దూకే కొండవాగు ,
అలల సంద్రంలో కలలు కోకొల్లలు...

**-విజయ సుధీర్,** షాద్ నగర్

## కలలెన్నో

కలల బాటలో నడక సాగుతుంది
చూపుల్లో వెలుగు చిమ్ముతూ ఉంటుంది

## బంగారు బాటలు

ఎన్నో ఆశలు ఎన్నెన్నో ఆశయాలు
విర బూసిన పూదోట వలె సంతానముండాలనీ
పరిమళాలు వెదజల్లు నట్లు బిడ్డలు ప్రకాశించాలనీ
ఎన్నో ఆలోచనలు ఎన్నెన్నో కలలు తల్లిదండ్రులకు!.
ఆ సంతోషాలకు ప్రతీకగా శిశువుకు జన్మ నిచ్చి
చక్కగా పెంచి పెద్ద చేసి విద్యాబుద్ధులు నేర్పించి
వెన్నెలలో చంద్రుడికిలా ఎల్లవేళలా ప్రేమతో
కంటికి రెప్పలా కాపాడుతూ బంగారు బాటలు వేయు!.
ఆ చల్లని వర్షపు ఆకాశంలో ఇంద్ర ధనుస్సులా
విరబూసిన పుష్పాలపై సీతాకోక చిలుకలులా
బిడ్డలు ప్రయోజకులవుతుంటే ఉప్పొంగిపోతూ
నవనవోన్మేషంగా మెరిసి పోవు ఆ హృదయాలు
వెలుగొందు ఆ కుటుంబాలు ఆచంద్రతారార్కం!

**-మార్గం కృష్ణ మూర్తి**

గాలిలో తేలే చిరునవ్వు గుండెలో
నిదురలో మిగిలే ఆ జాడలు.
తరచూ మారే దారుల మధ్య
తప్పిన గమ్యం ఎదురవుతుంది స్వయంగా
నీడలు వెంబడించే బాట స్పష్టమౌతుంది
కన్నీటి అలల్లో ఆశలు పుట్టాయి.
చీకటి వెనక వెలుగు చూపింది
ఆ కలలెన్నో ఆశలు రేపాయి

## కలలు సాకారం చేసుకో

నీలినీలి కన్నుల వెనుక నీలిమబ్బులు ఎన్నెన్నో..!
తేట తేట కన్నుల వెనుక తేనె ఊహలు ఎన్నెన్నో..
చక్కనైన మోములోన చిగురించని కలలెన్నెన్నో..!
విరబూసిన మోములోన వింత ఊహలు ఎన్నెన్నో..!.
వికసించని పూవులలో విరితేనె దాగుండదా.
విప్పారిన హృదయములో
వెలుగురేఖ మెరిపించదా..!.
ఊహల అలలే ఉరకలెత్తిన ఉత్తేజాలే ఊపిరి కావా..!
స్వప్నాల సాధన చేబట్టిన స్వర్గాలన్నీ దరికి చేరవా..!
విరబూసే రోజును కోరినప్పుడు
విడబోకు ఆత్మవిశ్వాసం..!
నిన్ను నువ్వు నమ్మినప్పుడు
నిజమై కలలే వికసించవా..
కలలు కనడం కాదు అవి సాకారం చేసుకోవాలి..!
నిరంతర నీ కృషి పట్టుదల చేర్చును
కలలతీరం ..!

**-బిరుదు రాజు ప్రమీల రాణి**
9640115956

గమ్యం కంటే ప్రయాణమే మధురం
ఆ కలల బాటే జీవితం.

**-నిమ్మగడ్డ కృష్ణ**
81057 12574

